జర్నలిస్ట్ నిఘా

కలం.. మా బలం..

సంపుటి : 2 సంచిక : 185 కాకినాడ    శుక్రవారం 6 ఏప్రిల్ 2018

# జెఎన్‌టియుకెలో ఘనంగా ఐఎస్‌టి వార్షికోత్సవ వేడుకలు





కాకినాడ రూరల్ (నిఘా విలేకరి): జెఎన్‌టియుకె ప్రాంగణంలో బుధవారం రాత్రి అలూమ్ని ఆడిటోరియంలో జెఎన్‌టియుకె ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ (ఐఎస్‌టి) వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెక్టార్ ప్రొ.కె.పూర్ణానందం విచ్చేయగా గౌరవ అతిథులుగా రిజిస్ట్రార్ ప్రొ.వి.వి.సుబ్బారావు, డిఇ ప్రొ.పి.సుబ్బారావులు విచ్చేశారు. ఐఎస్‌టిలోని వివిధ విభాగాల ప్రోగ్రాం డైరెక్టర్‌లు తమ విభాగాల యొక్క వార్షిక నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా రెక్టార్ ప్రొ.కె.పూర్ణానందం మాట్లాడుతూ ఐఎస్‌టి విభాగాన్ని యూనివర్శిటీ మొట్టమొదటి ఉపకులపతి ప్రొ.అల్లం అప్పారావు ప్రారంభించగా రెండవ ఉలపకుతి ప్రొ.తులసీరాందాస్ శాశ్వత భవనాలు, ప్రయోగశాలలను నిర్మించి దిగ్విజయంగా కోర్సులను నడుపుటకు తమ చేయూతను అందించారన్నారు. ప్రస్తుత ఉపకులపతి ప్రొ.విఎస్ఎస్.కుమార్ ఐఎస్‌టి విభాగాల ఉన్నతికై నిధులను సమకూర్చి ఎక్కువ మంది విద్యార్థులు చేరేలా కృషి చేశారన్నారు. ఐఎస్‌టిలో ఉన్న స్కూల్ ఆఫ్ బయోటెక్నాలజీ విభాగం పరిశోధనల ద్వారా పేటెంట్‌లు సంపాదించి జెఎన్‌టియుకెను కీర్తి శిఖరాలకు చేర్చారన్నారు. ఐఎస్‌టి విభాగం ద్వారా పరిశోధనలకు పెద్ద పీట వేస్తున్నామని, దీనికై ప్రోగ్రాం డైరెక్టర్‌లు పలు సంస్థలతో అనుసంధానమై విద్యార్థులకు నూతన అవకాశాలు ఇచ్చుటకు మంచి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. విద్యార్థులు సబ్జెక్ట్‌పరంగా జ్ఞానాన్ని పెంపొందించుకోవడమే కాకుండా ప్రాపంచిక విషయాలను తెలుసుకున్నట్లయితే జీవితంలో ఎదురయ్యే సవాళ్లను సునాయాసంగా ఎదుర్కోవచ్చునన్నారు. ఒత్తిడి నుంచి దూరమై ప్రతీరోజు హృదయపూర్వకంగా అవకాశాలను అందిపుచ్చుకున్నట్లయితే విజయం వారి సొంతమవుతుందన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం డైరెక్టర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.